## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) కాకుల లెక్క కథను సొంత మాటల్లో చెప్పండి.

(ఆ) బీర్బల్ కాకులను ఎందుకు లెక్కపెట్టలేదో చెప్పండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) "ప్రభూ! నేను చెప్పిన సంఖ్యనే సరియైనది" అని ఎవరు ఎవరితో అన్నారు? ఆ పేరాను చదువండి. ఆ పేరాలో ఈ వాక్యం కింద గీత గీయండి.

(ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పులను (✓) గుర్తించండి.

1. బీర్బల్ అంటే ఆస్థానంలోని మిగిలిన వారికి నచ్చేది కాదు. (  )
2. బీర్బల్ ఆగ్రా పట్టణంలోని కాకులను లెక్కించాడు. (  )
3. కాకులను లెక్కించడానికి బీర్బల్ ఇంకొంత సమయం కావాలన్నాడు. (  )
4. బీర్బల్ కాకుల లెక్క తగ్గడానికి కారణం "మన ఊరి కాకులు పక్క ఊరికి చుట్టాల ఇంటికి పోయాయి" అని చెప్పాడు. (  )
5. బీర్బల్‌కు తెలివితేటలు, సమయస్ఫూర్తి ఎక్కువ అని అందరూ ఒప్పుకున్నారు. (  )

(ఇ) పాఠం చదువండి. కింది వాక్యాల తర్వాత వచ్చే వాక్యాలు రాయండి.

1. మీకు నేనొక పరీక్ష పెడుతున్నాను.

______________________________

2. రాజు చెప్పిన రోజు రానే వచ్చింది.

______________________________

3. అందరిలోనూ ఒకటే భయం.

______________________________

4. అందరూ బీర్బల్ పని అయిపోయిందనుకున్నారు.

______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) బీర్బల్ ను చూసి ఆస్థానంలోని ఇతర ఉద్యోగులు ఎందుకు ఓర్వలేకపోయారు?

________________________________________

________________________________________

________________________________________

(ఆ) బీర్బల్ గురించి సొంతమాటల్లో రాయండి.

________________________________________

________________________________________

________________________________________

(ఇ) ఈ కథకు 'కాకుల లెక్క' అనే పేరు సరిపోయిందా? ఎందుకు?

________________________________________

________________________________________

________________________________________



## IV. పదజాలం

(అ) కింది బొమ్మలు చూసి, పక్షులపేర్లు రాయండి.

1.  ________

2.  ________

3.  ________


4.  ________

5.  ________

6.  ________

SCERT TELANGANA

(ఆ) రామచిలుకతో సంబంధం ఉన్న పదాలు '◯' లో రాయండి.




[redacted]

(ఇ) పాఠం ఆధారంగా బహువచనాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కాకి | ________ | 2. | ఉద్యోగి | ________ |
| 3. | వెయ్యి | ________ | 4. | వంద | ________ |
| 5. | లెక్క | ________ | 6. | కూర్చున్నాడు | ________ |



## V. సృజనాత్మకత

కాకుల లెక్క కథను నాటకీకరణ చేయండి. మీ తరగతిలో ఎవరు బాగా నాటకీకరణ చేశారో చెప్పండి. వారిని అభినందించండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది వాక్యాల్లో మహా ప్రాణాక్షరాలు గుర్తించి రాయండి.

1. సాధన వల్ల పనులు సులభంగా సాధిస్తాం. (.................., ................)
2. పాఠంలోని కథ చదివాను. (.................., ................)
3. ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసాలలో వర్షాలు కురుస్తాయి. (.................., ................)
4. మాఘమాసంలో రథసప్తమి పండుగ వస్తుంది. (.................., ................)
5. భోజనం చేసిన తర్వాత ఒక ఫలం తింటే మంచిది. (.................., ................)

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



(ఆ) కింది వాటిని సరైన మహా ప్రాణాక్షరాలతో నింపండి.

| | | |
|---|---|---|
| 1. మే.........ం | 2. మ.......ం | 3. .........ధ్గం |
| 4. వైకుం......ం | 5. ........జన | 6. ...........నం |
| 7. స............ | 8. ............యం | 9. ప్ర........... |

## ప్రాజెక్టు పని



"కాకుల లెక్క" కథను చదివారు కదా! అక్బర్ బీర్బల్ కథలను అడిగి తెలుసుకోండి. వాటిలో ఒక కథను తరగతిలో చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?



1. కాకుల లెక్క కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠం ఆధారంగా తరువాత వచ్చే వాక్యాలు రాయగలను. తప్పు, ఒప్పులు గుర్తించగలను. ఔను / కాదు
3. బీర్బల్ గురించి సొంతమాటల్లో రాయగలను ఔను / కాదు
4. కాకుల లెక్క కథను నాటకీకరణ చేయగలను. ఔను / కాదు

### సూక్తి

సమయస్ఫూర్తి, వివేకం, చాకచక్యం, కార్యశూరత
ఉన్నవారికి సర్వత్రా విజయం లభిస్తుంది.



SCERT TELANGANA

# 6. లేగదూడ

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మను చూడండి. బొమ్మలో ఏమేం కనిపిస్తున్నాయి?
* పిల్లలు ఏం చేస్తున్నారు? ఎందుకు?
* మనం జంతువులు, పక్షులను ఎందుకు పెంచుకుంటాం?

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


SCERT TELANGANA

ఊసులాడే మూగ
లేగ దూడను పిలువ
ఉరికురికి వచ్చింది
దరిజేరి నిలిచింది






చిరునవ్వుతో నేను
తలమీద దువ్వగనె
నా చెయ్యి నాకింది
చెవులు నిక్కించింది




ముద్దులొలికే లేగ
మెడతో మెడ కలుపంగ
మురిసింది తోకెత్తి
చెంగు నెగిరింది!



సరదాల సయ్యాట
సరిగ పందెం ఆట
గారాలు పోయింది
గంతేసి ఆడింది!

మీసాల తాతయ్య
కట్టె చప్పుడు విని
తుర్రుమని ఆ లేగ
పరుగు తీసింది!



(తర్వాత ఏమై ఉంటుంది?)

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) మీకు ఏ ఏ జంతువులంటే ఇష్టం? ఎందుకు? మీరు వాటికోసం ఏమేం చేస్తారు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది పదాలు చదువండి. ఇవి గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.



| | | | |
|---|---|---|---|
| 1. | ఊసులాడే | 2. | దరిజేరి |
| 3. | చెవులు | 4. | ముద్దులొలికే |
| 5. | ఎగిరింది | 6. | సయ్యాట |
| 7. | గంతేసి | 8. | ఉరికురికి |

(ఆ) గేయం చదువండి. లేగదూడ ఏమేం చేసిందో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

| | |
|---|---|
| లేగదూడను పిలువగానే | |
| తలమీద దువ్వగనె | |
| మెడతో మెడ కలపంగనె | |
| సరిగ పందెం ఆటలో | |
| తాతయ్య రాంగనే | |

(ఇ) పాఠంలో 'ఉరికురికి వచ్చింది' అని ఉన్నది కదా! 'ఉరికురికి' అంటే 'ఉరికి', 'ఉరికి' అని అర్థం. ఒకే పదం మళ్ళీ మళ్ళీ వచ్చింది కదా! ఇట్లాంటివి మరికొన్ని పదాలు చెప్పండి, రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఉదా: ఎగిరెగిరి వినివిని



III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) లేగదూడను పిలువగానే ఉరికురికి వచ్చింది కదా! మీరు ఏయే సందర్భాలలో ఉరికురికి వస్తారు? ఎందుకు?

(ఆ) లేగదూడ మాదిరిగా మీకు తెలిసిన జంతువులేవి? వాటిలో మీకు ఏదంటే ఇష్టం? ఎందుకు?

(ఇ) గేయ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.



SCERT TELANGANA



## IV. పదజాలం

**(అ) కింది పదాలు జతపరిచి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఇల్లు | బలపం | ఉదా:- ఇల్లు - వాకిలి ................................ |
| 2. | నీరు | పంట | ................................ |
| 3. | పలక | వాకిలి | ................................ |
| 4. | పాడి | పెరుగు | ................................ |
| 5. | పాలు | నిప్పు | ................................ |

**(ఆ) కింది పదాల వరుస చదువండి. సరైన పదాన్ని గుర్తించి ' ◯ ' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సయ్యాటా | సయ్యట | సయ్యాట | సియ్యాట |
| 2. | ఆవుపాలు | ఆవూపాల | అవుపాలు | ఆవుపలూ |
| 3. | వార్షం | వర్నం | వర్షం | వర్షాం |
| 4. | మాల్లెమొగ్గ | మెల్లెమొగ్గ | మిల్లెమొగ్గ | మల్లెమొగ్గ |



## V. సృజనాత్మకత

**కింది బొమ్మ చూసి పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో సంభాషణలు / కథ రాయండి.**






తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పదాలు చదువండి. సరిగ్గా ఉన్నవాటికి '✓' గుర్తు, తప్పుగా ఉన్న వాటికి '✗' గుర్తు పెట్టి, సరిచేసి ఖాళీలలో రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | బయం | ( ) | ______ | 2. | కత | ( ) | ______ |
| 3. | సుఖం | ( ) | ______ | 4. | కాళీలు | ( ) | ______ |
| 5. | సారథి | ( ) | ______ | 6. | ఠమాఠలు | ( ) | ______ |
| 7. | ఆలుఘడ్డ | ( ) | ______ | 8. | పతంగి | ( ) | ______ |
| 9. | సీతాఫలం | ( ) | ______ | 10. | వంఖాయ | ( ) | ______ |
| 11. | రతం | ( ) | ______ | 12. | శిలాపలకం | ( ) | ______ |
| 13. | మిఠాయి | ( ) | ______ | 14. | భక్తి | ( ) | ______ |
| 15. | ఔషదం | ( ) | ______ | 16. | అంగడి | ( ) | ______ |
| 17. | భండ | ( ) | ______ | 18. | సీథ | ( ) | ______ |
| 19. | సంబాషణ | ( ) | ______ | 20. | బీముడు | ( ) | ______ |









SCERT TELANGANA

## ప్రాజెక్టు పని



మీ పాఠశాల గ్రంథాలయంలోని కథల పుస్తకాలను తీసుకోండి. పక్షులకు సంబంధించిన ఒక గేయం / కథ చదివి దాని గురించి రాయండి. తరగతి గదిలో చదివి వినిపించండి.



## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| 1. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. గేయం ఆధారంగా పట్టికలో వివరాలు రాయగలను. | ఔను / కాదు |
| 3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. బొమ్మ చూసి సంభాషణలు / కథ రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

సృష్టిలోని ప్రతి జీవిపై ప్రేమ, దయ, సానుభూతి కలిగి ఉండాలి. అవసరమైనప్పుడు వాటికి సహాయం చేయాలి.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 7. నీటి అందాలు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏమేం కనపడుతున్నాయో చెప్పండి
* పిల్లలు ఎక్కడున్నారు? వాళ్లు ఏం చేస్తున్నారు?
* మీరెప్పుడైనా అట్లాంటి ప్రదేశాలకు వెళ్లారా?

పిల్లలూ! ఇట్లా చేయండి!


* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకొండి.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# లక్నవరం



లక్నవరం అంటే తెలుసా మీకు? అది విశాలమైన స్థలంలో రెండు గుట్టల మధ్య ఉన్న అందమైన చెరువు. అదే లక్నవరం చెరువు. జయశంకర్ జిల్లాలోని ములుగు మండలానికి దగ్గరలో ఉన్నది. ఇది అడవి ప్రాంతంలో గుట్టల మధ్య ఉన్న అందమైన విహారయాత్ర స్థలం. మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 212 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 75 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడి ప్రకృతి రమణీయత పర్యాటకులకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది.



ఈ చెరువును కాకతీయ రాజులు తవ్వించారు. ఎక్కువ వాననీళ్ళను నిల్వ ఉంచే చెరువుగా లక్నవరం పేరు పొందింది. ఈ చెరువు నీటివల్ల వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. ఈ చెరువులో పదమూడు ద్వీపాలు ఉన్నాయి. ఈ ద్వీపాల సౌందర్యం చూపరులను ఆకట్టుకుంటున్నది. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మూడు ద్వీపాలను కలుపుతూ రోప్‌వే ఏర్పాటు చేసింది. దీంతోపాటు చెరువులో ప్రయాణం చేయడానికి బోటింగ్ సౌకర్యం కల్పించింది. అప్పటి నుండి లక్నవరం సందర్శకులతో కళకళలాడుతున్నది.

# కుంటాల



ఆదిలాబాదును తెలంగాణ కాశ్మీరంగా భావిస్తారు. ఈ జిల్లాలో సహజసిద్ధమైన అడవులతో పాటు అందమైన జలపాతాలున్నాయి. మన రాష్ట్రంలోనే అతి ఎత్తయిన జలపాతంగా పేరు పొందిన "కుంటాల జలపాతం" నిర్మల్ జిల్లాలో ఉన్నది. ఉత్తర సహ్యాద్రి పర్వతశ్రేణుల్లో ఎత్తయిన కొండల నడుమ కడెం నదిపై ఉన్నది. పూర్వం శకుంతలా దుశ్యంతుల కథలో శకుంతల ఇక్కడే నివాసమున్నట్లు చెపుతారు. అందుకే మొదట్లో ఈ ప్రాంతాన్ని "కుంతల" అని పిలిచేవారు. రానురాను దీనిని "కుంటాల" గా పిలుస్తున్నారు. ఈ జలపాతం నిర్మల్ నుండి ఆదిలాబాద్ వెళ్ళే 44వ జాతీయ రహదారి మీద ఉన్న నేరడిగొండ మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. దాదాపు 145 అడుగులు (45 మీటర్లు) ఎత్తులో ఉన్నది.

SCERT TELANGANA



ఈ జలపాతం పక్కనే లోతైన నీటి గుండాలు ఉన్నాయి. ఇక్కడ నీరు ప్రవహిస్తున్న చోట ఒక గుహ ఉన్నది. అందులో పురాతన శివలింగం ప్రతిష్ఠితమై ఉన్నది. ప్రతి శివరాత్రి రోజు ఇక్కడి గిరిజన ప్రజలు పూజలు నిర్వహిస్తారు. అందమైన అడవుల మధ్య ఉన్న కుంటాల జలపాతాన్ని చూడటానికి మన రాష్ట్రం నుండే కాక, దేశ విదేశాల నుండి కూడా చాలా మంది పర్యాటకులు వస్తారు.

## నాగార్జున సాగర్

తెలంగాణలో ప్రతి ఒక్కరు చూడదగిన ప్రాజెక్టు నాగార్జున సాగర్ ప్రాజెక్టు. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి కట్టడం. నల్లగొండ జిల్లాలో కృష్ణానది మీద దీన్ని నిర్మించారు. 1955లో భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశాడు. ఇక్కడి నుండి 14 కి.మీ. లాంచిలో ప్రయాణం చేస్తే నాగార్జున కొండ వస్తుంది. ఇక్కడ పురావస్తు శాఖ వాళ్ళు జరిపిన తవ్వకాలలో అనేక బౌద్ధ శిల్పాలు దొరికినవి. అవి క్రీ.శ. 1-3 శతాబ్దం కాలం నాటివి. వీటికి ఒక మ్యూజియం ఏర్పాటు చేసి సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. ఇక్ష్వాక రాజులు ఈ ప్రాంతాన్ని విజయపురి పేరుతో పరిపాలించారు. నాగార్జునసాగర్ నుండి 10 కి.మీ ప్రయాణం చేస్తే అనుపు అనే ప్రదేశం వస్తుంది. ఇక్కడ బౌద్ధ మతానికి చెందిన నాగార్జునుడు విశ్వవిద్యాలయాన్ని నిర్మించాడు.



నాగార్జున సాగర్ భారత దేశంలో రెండవ అతిపెద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు. సాగునీరుతో పాటు, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. ఇక్కడ రోజు 810 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. నాగార్జున సాగర్ విద్యార్థుల విహారయాత్రకు అనువైన ప్రదేశం.

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) పాఠంలోని దర్శనీయ స్థలాల గురించి చెప్పండి.

(ఆ) 'లక్నవరం' చెరువు గురించి తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు చూసిన లేదా మీకు తెలిసిన చెరువు గురించి చెప్పండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) పాఠం చదువండి. ఇచ్చిన పదాలు దేనికి చెందినవో పట్టికలో రాయండి.

1. వరంగల్ 2. నల్లగొండ 3. ఆదిలాబాదు 4. విద్యుత్

5. పదమూడు ద్వీపాలు 6. శివలింగం 7. కృష్ణానది 8. కడెంనది

9. రోప్ వే 10. ములుగు 11. విజయపురి 12. నీటిగుండాలు

| నాగార్జునసాగర్ | కుంటాల | లక్నవరం |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

(ఆ) పాఠం ఆధారంగా పట్టికలో వివరాలు రాయండి.

| అంశం | ఉన్న ప్రాంతం | జిల్లా | గొప్పదనం |
|---|---|---|---|
| లక్నవరం | | | |
| కుంటాల | | | |
| నాగార్జునసాగర్ | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) చెరువుల వల్ల ఏయే ఉపయోగాలుంటవో రాయండి.

(ఆ) నీళ్ళు ఉన్న ప్రదేశాలకు విహార యాత్రలకు పోతే ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

(ఇ) నదుల మీద ఆనకట్టలు ఎందుకు కడుతారు?

SCERT TELANGANA



## IV. పదజాలం









**(అ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది. దానిని గుర్తించండి**

1. చెరువు, కుంట, సరస్సు, నది.
2. మందారం, గులాబి, కలువ, మల్లెలు.
3. గోదావరి, కృష్ణా, లక్నవరం, మంజీరా.
4. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, హైదరాబాద్, జూరాల.

**(ఆ) ఆనకట్టకు సంబంధించిన పదాలు రాయండి.**

ఉదా: నది ________ ________ ________

________ ________ ________ ________

**(ఇ) కింది పదాలను వరుస క్రమంలో రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: | మేఘాలు | పంటలు | వర్షం | చెరువు |
| | మేఘాలు | వర్షం | చెరువు | పంటలు |
| 1. | వర్షాలు | పంటలు | చెరువు | సంతోషం |
| | ________ | ________ | ________ | ________ |
| 2. | ఆనకట్ట | నది | కాలువలు | వ్యవసాయం |
| | ________ | ________ | ________ | ________ |
| 3. | చేపలు | అంగడి | చెరువు | ఆదాయం |
| | ________ | ________ | ________ | ________ |
| 4. | ఆనకట్ట | పంటలు | నదులు | కాలువలు |
| | ________ | ________ | ________ | ________ |



## V. సృజనాత్మకత

**చెరువు బొమ్మ గీయండి. దాంట్లో తామరలు, కలువలు గీయండి. చెరువు గట్టున పెద్దచెట్టు గీసి రంగులు వేయండి. దాని గురించి రాయండి.**

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలు చూడండి!**

అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరుచేసి పట్టికలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అనప | పలక | ఔషధం | ఇటుక | గంప |
| శంఖం | ఎలుక | తడక | భయం | ఓటు |
| ఊయల | పటపట | ఏనుగు | ఈల | ఈగ |
| కంకర | ఉడుత | మఠం | ఐరావతం | ఖరం |
| ఒకటి | చకచక | ఆట | బలపం | ఏడు |



| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

**(ఆ) పాఠంలోని 4వ పేరాలో అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరుచేసి పట్టికలో రాయండి.**

| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SCERT TELANGANA

(ఇ) **కింది పదాలు చదువండి. గీతగీసిన అక్షరాల మధ్య ఉన్న తేడా గమనిస్తూ, స్పష్టంగా పలకండి.**





| | | |
|---|---|---|
| అటక | - | ఆట |
| ఇల | - | ఈగ |
| ఉడత | - | ఊయల |
| ఎలుక | - | ఏతం |
| ఒకటి | - | ఓడ |

పై పదాలలో అక్షరాలు చదివారు కదా! అచ్చులలో పొట్టిగా పలికే వాటిని 'హ్రస్వాలు' అని, దీర్ఘం తీసి పలికే వాటిని 'దీర్ఘాలు' అని అంటారు.

## ప్రాజెక్టు పని

[redacted]




**మీ జిల్లాలోని చెరువుల వివరాలు సేకరించి చార్టులో రాసి ప్రదర్శించండి.**

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | దర్శనీయ స్థలాల గురించి చెప్పగలను. | (ఔను / కాదు) |
| 2. | పాఠం చదివి పట్టికలో వివరాలు రాయగలను. | (ఔను / కాదు) |
| 3. | చెరువుల వల్ల ఉపయోగాలు రాయగలను. | (ఔను / కాదు) |
| 4. | చిత్రం గీసి రంగులువేసి దాని గురించి రాయగలను. | (ఔను / కాదు) |

## సూక్తి



నీరు ఎంత విలువైనదో బావి ఎండిపోయే వరకూ తెలియదు. ప్రకృతి సహజ వనరు అయిన నీటిని, నీటి అందాలని కాపాడడం మన కర్తవ్యం.

- థామస్ ఫుల్లర్




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 8. మతిమరుపు ఈగ

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.




ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఎవరెవరు కనపడుతున్నారో చెప్పండి?
* పిల్లవాడు ఏమని అడుగుతున్నాడు? ఎందుకు?
* మీరిట్లా ఎక్కడైనా, ఏమైనా మరిచిపోయారా? ఎప్పుడు?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.




SCERT TELANGANA



అనగా అనగా అనగా ఓ ఈగ –

ఓ రోజున ఆ ఈగ ఇల్లలుకుతూ అలుకుతూ తన పేరే మరిచిపోయింది. “నా పేరే మరిచిపోతే ఎట్ల? నాపేరు ఏమిటి?” అని ఆలోచిస్తూ, ఆలోచిస్తూ పెరట్లోకి పోయింది. ఛెంగున ఎగిరే ఓ లేగదూడ ఎదురైంది. ఈగ దాన్ని ఆపి.....

“ఛెంగున ఎగిరే లేగమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!” అని అడిగింది.
ఈ మాటకు లేగదూడ –

“నీపేరా! నాకేం తెలుసు? మా అమ్మను అడిగి చూడు”
అంటూ ఛెంగున ఎగిరి వెళ్ళిపోయింది.
ఈగ ఎగురుతూ ఆవు ముందు వాలింది.
ఆవుతో బతిమిలాడుతూ ఇట్లా అన్నది.

“ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!”

ఆ మాటకు ఆవు తెల్లబోతూ “నీపేరా! నాకేం తెలుసు? అయినా! నన్ను మేపే ఆ మల్లన్నను అడిగి చూడు!” అంటూ తల తిప్పుతూ తన తొవ్వలో తాను వెళ్ళిపోయింది.

“ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా
నాపేరేమిటో చెప్పన్నా!”

అని జాలిగా అడిగింది.
మల్లన్న కొంచెంసేపు ఆలోచించి
“నీపేరా! నాకేం తెలుసు? ఆ నీడనిచ్చే
చెట్టును అడుగు!”
అని సలహా ఇచ్చిండు.

ఈగ దబదబా ఎగిరింది. చెట్టు ముందర వాలింది.


“ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా!”

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

అని చెట్టు చుట్టూ తిరిగి బేలగా అడిగింది.
ఆ మాటకు చెట్టు "నీపేరా? నాకేం తెలుసు?
నా నీడన పడుకున్న ఆ గుర్రాన్ని అడిగి చూడు"
అని సలహా ఇచ్చింది.
ఈగ అక్కడనే ఉన్న గుర్రాన్ని చూసి
"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకిందా ఓ గుర్రమా!
నాపేరేమిటో చెప్పమ్మా!"
అని అడిగింది.
ఆ మాటకు గుర్రం ఈగను ఎగాదిగా చూసి
"నీపేరా! నాకేం తెలుసు?
నా కడుపులో ఉన్న పిల్లను అడిగి చూడు!"
అన్నది వెక్కిరింపుగా. ఈగ వెంటనే –
"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకిందా ఓ గుర్రమా!
గుర్రం కడుపులో పిల్లమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా! చెప్పమ్మా!"
అని నోరారా అడిగింది.
అడుగంగనే కడుపులోని గుర్రం పిల్ల "ఇహిహీ .....
నీపేరా .......... ఈగ కదూ?
ఇహిహీ..." అంటూ నవ్వింది.

ఈగ "హమ్మయ్య" అనుకుంటూ –
"అవును ఈగ కదా! నాపేరు ఈగ కదా!
నాపేరు ఇంక యాదిమరువ





ఈగంటె ఈగనా
ఊరు వాడా ఏలనా?"
అంటూ గిర్రున తిరిగి ఇంట్లోకి తుర్రుమని
పోయింది. ఎందుకో తెలుసా?
సగంలో ఆపేసిన ఇల్లు అలకటానికి.

SCERT TELANGANA

# ఇవి చేయండి



## I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) 'ఈగ' కథను సొంత మాటల్లో చెప్పండి.

(ఆ) 'ఈగ' వలె మీరు కూడా ఎప్పుడైనా ఏదైనా మరిచిపోయారా?
ఏం మరిచిపోయారు? ఎప్పుడు?

(ఇ) మీరు మరిచిపోయింది జ్ఞాపకం రాకుంటే మీకెట్లా అనిపిస్తుంది? అప్పుడేం చేస్తారు?



## II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది వాక్యాలు తప్పుగా ఉన్నాయి. పాఠం ఆధారంగా వాటిని సరిచేసి రాయండి.

ఛెంగున ఎగిరే గుర్రమా! ____________________

గుర్రం కడుపులో లేగమ్మా! ____________________

ఆవును మేపే చెట్టమ్మా! ____________________

నీడనిచ్చే మల్లన్నా! ____________________

చెట్టు కింద ఓ ఆవమ్మా! ____________________

లేగను కన్న పిల్లమ్మా! ____________________

(ఆ) పాఠం ఆధారంగా ఈగకు ఏమేం కలిశాయి? ఈగ ఎవరెవరిని ఎట్లా అడిగిందో పట్టికలో వివరాలు రాయండి.

| ఈగకు కలిసినవి | ఈగ అడిగిన విధం |
|---|---|
| ఉదా: లేగదూడ | ఛెంగున ఎగిరే లేగమ్మా!<br>నా పేరేమిటో చెప్పమ్మా! |
| | |
| | |
| | |
| | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) ఈగ మతిమరుపుతో తన పేరు మరిచిపోయింది కదా! మరి మనం పేరు మరిచిపోతే ఏమవుతుంది?

______________________________

______________________________

______________________________

(ఆ) మీరు చదివిన విషయాలు మరిచిపోకుండా ఉండడానికి ఏం చేస్తారు?

______________________________

______________________________

______________________________

(ఇ) మతి మరుపు ఈగ కథను సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________



## IV. పదజాలం

(అ) 'ఈగ' చిన్నది కదా! ఇట్లా ఈగలాగ చిన్నగా ఉండే కీటకాల పేర్లు రాయండి.

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

(ఆ) కింది పదాలు చదువండి. జతపరిచి రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఎగాదిగా | నవ్వడం | 1. | ఉదా: ఎగాదిగా చూడడం. |
| గబగబా | కొరకడం | 2. | ________ |
| పకపకా | పారడం | 3. | ________ |
| పటపటా | చూడడం | 4. | ________ |
| గలగలా | మెరవడం | 5. | ________ |
| తళతళ | నడవడం | 6. | ________ |

SCERT TELANGANA



## V. సృజనాత్మకత

ఈగ తనపేరు మరిచిపోయి అందరిని తనపేరేమిటని పాట రూపంలో అడిగింది కదా! బొమ్మను చూడండి. ఈగ లాగా కాకి ఏం మరిచిపోయిందో, ఎవరెవరిని అడిగిందో గేయ రూపంలో రాయండి.





## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పట్టికలోని హ్రస్వ అక్షరాలు గుర్తించి, వాటికి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | కి | ను | ఆ | జా | బూ |
| పా | స | ఢ | ఐ | చీ | వ |
| హా | శ | ఈ | అ | ర | జ |
| ష | ఓ | మే | ఘ | ఊ | ఏ |
| ఔ | తె | ఇ | ఫో | ధ | మా |
| ళ | పు | ఠ | దూ | భ | ట |

SCERT TELANGANA

**(ఆ) పాఠం చదువండి. పాఠంలో హ్రస్వ అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.**

______________________  ______________________

______________________  ______________________

______________________  ______________________

______________________  ______________________

______________________  ______________________

______________________  ______________________

## ప్రాజెక్టు పని



ఏదైనా కథల పుస్తకం నుండి మీకు నచ్చిన కథను చదువండి. దాన్ని రాయండి. తరగతిలో చెప్పండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | ఈగ కథను సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా పట్టిక నింపగలను. | ఔను / కాదు |
| 3. | ఈగ కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బొమ్మ చూసి గేయం రాయగలను. | ఔను / కాదు |

**సూక్తి** విద్యార్థులు ఏకాగ్రతతో, శ్రద్ధతో చదువాలి. అర్థం చేసుకోవాలి.

SCERT TELANGANA

# 9. ఏమేమి చూడాలి?

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏమేం కన్పిస్తున్నాయి?
* బొమ్మలోని పిల్లలు ఏం చేస్తున్నారు? మీరెప్పుడైనా ఇట్లా చేశారా?
* మీకు ఎట్లాంటి బొమ్మలు గీయడమంటే ఇష్టం? ఎందుకు?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?

పక్షి పక్షి ఎగిరె తీరునే చూడాలి!
ప్రకృతిచ్చిన పక్షి రంగులను చూడాలి. ॥ఏమేమి॥

ఏటి సొగసులు ఊట చెలిమెలను చూడాలి!
నదుల నడకల తీరు మిలమిలలు చూడాలి! ॥ఏమేమి॥

చెట్టు చేమకు పూసే పువ్వులను చూడాలి!
చెట్ల కొమ్మల చిట్టి పిందెలను చూడాలి! ॥ఏమేమి॥

కొండ కోనల వెండి వెలుగులను చూడాలి!
అడవి అంచున మేసే పశువులను చూడాలి! ॥ఏమేమి॥

పశుల మందల లేగదూడలను చూడాలి!
గొర్లమేకల వెంట కుక్కలను చూడాలి! ॥ఏమేమి॥



SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) మనం ఏమేమి చూడాలి? ఎందుకు చూడాలి? చెప్పండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది వాక్యాలు చదువండి. గేయం చూసి వాక్యంలోని పదాలు సరిచేసి రాయండి.

1. ఏటిసొగసులు, చెలిమెలను ఊట చూడాలి!

______________________________

2. నదుల తీరు నడకల చూడాలి మిలమిలలు!

______________________________

3. చేమకు చెట్లు పువ్వులను పూసే చూడాలి!

______________________________

4. కొమ్మల చెట్ల పిందెలను చిట్టి చూడాలి!

______________________________

(ఆ) గేయం చదువండి. గేయం ఆధారంగా వేటికి సంబంధించినవి, ఏమేం చూడాలో రాయండి.

1. పక్షులకు సంబంధించినవి ______________________________

______________________________

2. నదులకు సంబంధించినవి ______________________________

______________________________

3. చెట్లకు సంబంధించినవి ______________________________

______________________________

4. పశువులకు సంబంధించినవి ______________________________

______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) చెట్లవల్ల మనకు పండ్లు, పూలు వస్తున్నాయి కదా! చెట్లతో ఇంకా ఏమేం లాభాలు ఉన్నాయి?

(ఆ) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.



## IV. పదజాలం

(అ) ప్రకృతిలో ఏమేం కనిపిస్తవో రాయండి. ఉదా : పక్షులు

(ఆ) ఈ పాఠంలో చెట్టుచేమ, కొండాకోన అనే పదాలున్నాయి కదా! ఇటువంటివి నాలుగు పదాలు రాయండి.



## V. సృజనాత్మకత

కింది గేయ పాదాలను పొడిగించండి.



ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
ఏమేమి చూడాలి? ఏమి చూడాలి?
రామచిలుకల పలుకు పద్ధతిని చూడాలి!
పాటపాడే కోకిలల సొగసును చూడాలి!

. . . . . . . . . . . . . . . . . . . . . . . .



SCERT TELANGANA



## VII. భాషను గురించి తెలుసుకుందాం!

**కింది పదాలలో ఎక్కడ దీర్ఘాక్షరాలు ఉండాలో గుర్తించండి. వాటిని సరిచేసి రాయండి.**

ఉదా: కురి - కూర

| | | |
|---|---|---|
| 1) మట ______ | 6) తెలు ______ | 11) టొపి ______ |
| 2) కిటకం ______ | 7) చమంతి ______ | 12) మెడరం ______ |
| 3) కడయి ______ | 8) పతకం ______ | 13) చెమకు ______ |
| 4) సుశిల ______ | 9) కుజ ______ | 14) కొనల ______ |
| 5) మెక ______ | 10) సితాఫలం ______ | 15) లెగదుడ ______ |

## ప్రాజెక్టు పని



ప్రకృతి అందాలను తెలిపే చిత్రాలు సేకరించి, వాటి గురించి రాసి, తరగతిలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగంతో పాడి, అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2) | గేయం ఆధారంగా గేయ పాదాలను సరిచేయగలను. | ఔను / కాదు |
| 3) | గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | గేయాన్ని పొడిగించగలను. | ఔను / కాదు |

**సూక్తి** ప్రకృతి మనకు గాలి, నీరు, ఆహారం, అందం, ఆనందాన్ని ఇస్తున్నది. మరి మనం ప్రకృతి పట్ల, సాటిప్రాణుల పట్ల ఎట్లా ఉంటున్నామో ఆలోచించాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 10. వేమన శతకం

**బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**

* బొమ్మలో ఏం జరుగుతున్నది?
* ఇట్లాంటి కార్యక్రమాలు మీ బళ్ళో ఎప్పుడైనా జరిగాయా?
* నీవు వాటిలో పాల్గొంటే ఏ కళను ప్రదర్శిస్తావు?
* నీకు వచ్చిన ఒక పాట లేదా పద్యం చదువు.

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



SCERT TELANGANA

1 అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!



**తాత్పర్యం :** చెడ్డవాడు ఆర్భాటంగా మాట్లాడుతాడు. మంచివాడు ప్రశాంతంగా మాట్లాడుతాడు. కంచు ఖంగున మోగుతుంది. కాని బంగారం అట్లా మోగదు కదా!



2 ఉప్పుకప్పురంబు నొక్క పోలిక నుండుc
జూడ జూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!

**తాత్పర్యం :** ఉప్పు – కర్పూరం రెండు చూడటానికి పైకి తెల్లగానే ఉంటాయి. కాని చప్పరించి చూస్తే రుచులు వేరుగా ఉంటాయి. అట్లాగే మానవులందరు పైకి ఒకే మాదిరి కనిపిస్తారు. కానీ వారి గుణాలను బట్టి మంచి వారెవరో, చెడ్డ వారెవరో తెలుస్తుంది.



3 అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగc దినగ వేము తియ్యనుండు
సాధనమున బనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

**తాత్పర్యం :** మళ్లీ మళ్లీ పాడుతూ ఉంటే రాగం చక్కగా కుదురుతుంది. మళ్లీ మళ్లీ తినడం వల్ల చేదైన వేప కూడా తియ్యగా అనిపిస్తుంది. అట్లాగే, ఏ పనినైనా పదే పదే చేయడం వల్ల అనుకూలంగా మారుతుంది.

4 అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెమైన నదియు గొదువగాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా!
విశ్వదాభిరామ వినురవేమ!



**తాత్పర్యం :** వీలుకాని చోట గొప్పవాళ్లమని అనుకోకూడదు. అక్కడ మన గొప్పదనం కనిపించకపోయినా తక్కువేమి కాదు. ఎలాగంటే పెద్ద కొండ అద్దంలో చాలా చిన్నదిగానే కనపడుతుంది కదా!


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

5

ఇనుము విరిగెనేని ఇరుమారు ముమ్మారు
కాచి యతుకవచ్చు గమ్మరీడు
మనసు విరిగెనేని మరియంట నేర్చునా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : కమ్మరి విరిగిన ఇనుప వస్తువుని ఎన్ని సార్లయినా కొలిమిలో కాల్చి అతికిస్తాడు, కాని మనసు విరిగితే దాన్ని అతుకలేము.

6


తప్పులెన్ను వారు తండోపతండంబు
లుర్వీజనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : లోకంలో ప్రతి మానవుడు తప్పు చేస్తాడు కాని ఎదుటి వారి తప్పులే లెక్కిస్తాడు. తప్పు పట్టే వారికి తమ తప్పు తెలువదు.

7


తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : తల్లిదండ్రులపై దయలేని కొడుకు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే! పుట్టలో చెదలు పుడుతుంది. నాశనమవుతుంది. దానివల్ల ఎవరికి ఏం లాభం?

8

మేడిపండు చూడ మేలిమైయుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ!



తాత్పర్యం : మేడిపండు పైకి నిగనిగలాడుతూ ఉంటుంది కాని పొట్ట చీల్చి చూస్తే పురుగులుంటాయి. అట్లాగే పిరికివాడు పైకి బింకంగా కనిపించినా వానిలో పౌరుషమేమీ ఉండదు.

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) పద్యాల పోటీ అంటే తెలుసా? ఎట్లా జరుపుతారు? నువ్వయితే ఏ ఏ పద్యాలు పాడుతావు?

(ఆ) పద్యాలను కంఠస్థం చేయండి, రాగంతో పాడండి.



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) కింది భావాలకు తగిన పద్యపాదాలు రాయండి.

1. మంచివాడు మృదువుగా మాట్లాడుతాడు.

_______________

2. ప్రయత్నంతో పనులన్నీ సాధించవచ్చు.

_______________

3. మనస్సు విరిగితే అతుకలేము.

_______________

4. పైకి చూడడానికి మేడిపండు బాగానే కనపడుతుంది.

_______________

(ఆ) కింది పద్యంలో తారుమారైన పద్యపాదాలను క్రమంలో రాయండి.

పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా!
విశ్వదాభిరామ వినురవేమ!
పుట్టనేమి వాడు గిట్టనేమి?
తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు

_______________
_______________
_______________
_______________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఇ) కింది పద్యాలు పూరించండి.

1. అనువుగాని చోట ________________

________________________________

________________________________

________________ వినురవేమ!



2. అల్పుడెప్పుడు ________________

________________________________

________________________________

________________ వినుర వేమ!



III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) పురుషులలో పుణ్య పురుషులు వేరు ఎందుకు?

________________________________

________________________________

________________________________

________________________________

(ఆ) తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడిని చెదలతో ఎందుకు పోల్చాడు?

________________________________

________________________________

________________________________

________________________________

(ఇ) మనసు విరగడం అంటే మీకేం అర్థమైంది?

________________________________

________________________________

________________________________

________________________________



SCERT TELANGANA



## IV. పదజాలం

**(అ) కింది పదాల వంటివి మరికొన్ని రాయండి.**

ఉదా: కొట్టకు, తిట్టకు.

1. ________ 4. ________ 7. ________

2. ________ 5. ________ 8. ________

3. ________ 6. ________ 9. ________

**(ఆ) కింది పదాలను జంటపదాలు అంటారు. ఇట్లాంటి పదాలు మరికొన్ని రాయండి.**

ఉదా: మంచి – చెడు, తడి – పొడి

________ ________

________ ________

________ ________

________ ________

**(ఇ) పట్టిక చదువండి. పదాల ఆధారంగా వీలైనన్ని వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| నేను | ఆదివారం | ఊరికి | పోయింది |
| హరి | సోమవారం | సినిమాకు | పోయాడు |
| మాధవి | శుక్రవారం | సర్కస్‌కు | పోయాను |
| అలీ | బుధవారం | జాతరకు | |
| జాన్సన్ | | బజారుకు | |
| లక్ష్మి | | | |

ఉదా: నేను ఆదివారం సినిమాకు పోయాను.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) కింద గీత గీసిన పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. ఈ ఉర్విలో ఎన్నో రకాల చెట్లున్నాయి. ______________

______________________________

2. మంచిపనులు చేసే వారిని సజ్జనులు అంటారు. ______________

______________________________

3. నేనే అధికుడనని ఎప్పుడూ అనుకోకూడదు. ______________

______________________________

4. జాతరకు జనాలు తండోపతండాలుగా వచ్చారు. ______________

______________________________

(ఉ) కింద గీత గీసిన పదాలకు వ్యతిరేకార్థం ఇచ్చే పదాలు రాయండి.

1. కోపం వల్ల గొప్పతనం తగ్గిపోతుంది. ______________
2. దుర్జనుల స్నేహం చేయవద్దు. ______________
3. ముగ్గురు మిత్రులు ముచ్చు గుణము లేనివారు. ______________
4. పిరికివానిగా ఉండకూడదు. ______________
5. మన మేలు కోరువాడు స్నేహితుడు. ______________



## V. సృజనాత్మకత

పద్యాల తాత్పర్యాల ఆధారంగా ఉండవలసిన, ఉండకూడని గుణాల పట్టిక రాయండి. వాటితో సూక్తులు తయారు చేయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) కింది పదాలు స్పష్టంగా చదవండి. వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | చక్కనిచుక్క | పాలబుగ్గ | రచ్చబండ | పూలసజ్జ |
| కొత్తమెత్త | పాలపిట్ట | కొత్రమట్ట | అమ్మమాట | రొయ్యలు |



SCERT TELANGANA

**(అ) ఈ కింది అక్షరాలు స్పష్టంగా పలకండి.**

ప్ప క్క గ్గ చ్చ జ్జ ట్ట త్త ద్ద న్న

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని "ద్విత్వాలు" లేదా "ద్విత్వాక్షరాలు" అంటారు.

**(ఇ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలు రాయండి. మీకు తెలిసిన మరికొన్ని పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

## ప్రాజెక్టు పని



శతక పద్యాలు సేకరించండి. నచ్చిన పద్యాలు రాసి, తరగతిలో చదివి వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పద్యాలు కంఠస్థం చేసి రాగయుక్తంగా చదువగలను. | ఔను / కాదు |
| 2. | పద్య పాదాలు సరిచేసి, పద్యాలు పూరించగలను. | ఔను / కాదు |
| 3. | పద్యాల తాత్పర్యాలు సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఉండాల్సినవి, ఉండకూడనివి – పట్టిక, సూక్తులు రాయగలను. | ఔను / కాదు |



### సూక్తి

మోసం చేయడం కంటే ఓటమిని పొందడమే గౌరవదాయకమైన విషయం. – అబ్రహాం లింకన్

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 11. తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు

**బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి :**


* బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి?
* ఇవి ఎక్కడ ఉన్నవో తెలుసా?
* తెలంగాణ రాష్ట్రం అనగానే గుర్తుకు వచ్చే మరికొన్ని అంశాలు చెప్పండి?

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



SCERT TELANGANA



మన తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది త్యాగధనుల ఆకాంక్షల ప్రతిరూపం. దాదాపు ఆరు దశాబ్దాలు మన భాష, సంస్కృతి, అస్థిత్వం కోసం జరిపిన పోరాటంలో చివరికి విజయం సాధించింది తెలంగాణ. జూన్ 2, 2014 రోజున భారతదేశంలో 29 వ రాష్ట్రంగా అవతరించింది.


తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి ఆధ్వర్యంలో మన రాష్ట్ర చిహ్నాలను ఎంపిక చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలంగాణ రాష్ట్రానికి అధికారిక చిహ్నాలను ఎంచుకున్నారు.

మన రాష్ట్ర జంతువుగా 'జింక,' రాష్ట్రపక్షిగా 'పాలపిట్ట', రాష్ట్రవృక్షంగా 'జమ్మిచెట్టు' (శమీవృక్షం), రాష్ట్ర పుష్పంగా 'తంగేడుపువ్వు' ను ఎంపిక చేశారు.

తెలంగాణ ప్రజల భోళాతనానికి, ప్రేమకు గుర్తుగా జింకను తీసుకొని రాష్ట్ర జంతువుగా ఎంపికచేశారు. అంతేకాకుండా అడవుల్లో నివసించే జింకలు అంతరించి పోతున్న సందర్భంగా, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని జింకను రాష్ట్ర జంతువుగా ఎంపిక చేశారు.

పాలపిట్ట తెలంగాణ సంస్కృతిలో భాగం. దసరా పండుగ రోజు తెలంగాణ ప్రజలు ఊరి పొలిమేర దాటి వెళ్ళడం ఒక ఆనవాయితి. అలా వెళ్ళిన ప్రజలు ఆకాశంలో స్వేచ్ఛగా తిరిగే పాలపిట్టను చూడడం ఒక రివాజు. పాలపిట్టను దర్శనం చేసుకుంటే పాపాలు తొలగి పోతాయని నమ్మకం. స్వేచ్ఛకు చిహ్నంగా పాలపిట్టను రాష్ట్రపక్షిగా ఎంపిక చేశారు.

భారతంలో పాండవులు వనవాసం చేస్తున్న వేళ తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీదనే దాచిపెట్టారని, వాటి ద్వారానే విజయం సాధించారని పురాణకథ చెబుతున్నది.



SCERT TELANGANA



తెలంగాణలోనే అతిపెద్ద పండుగ దసరా పండుగ.

ఆ రోజు పాలపిట్టను చూడటానికి ఊరి పొలిమేర దాటి, పాలపిట్టను చూసిన ప్రజలు జమ్మిచెట్టును పూజించి దాన్ని తీసుకొని మిత్రులకు ఇచ్చి అలాయి బలాయి తీసుకుంటారు. అలాగే తెలంగాణలో జమ్మి ఆకుల్ని 'బంగారం' అని కూడా పిలుస్తారు. చిన్నవాళ్ళు పెద్దవాళ్ళకు బంగారాన్ని ఇచ్చి, కాళ్ళు మొక్కి దీవెనలు తీసుకుంటారు. జమ్మిచెట్టు విజయానికి గుర్తు కాబట్టి తెలంగాణా రాష్ట్రానికి ఈ వృక్షాన్ని చిహ్నంగా ఎంపిక చేశారు.

**"బతుకమ్మ సిగలోన తంగేడుపువ్వు**

**బతుకంతా బంగారమై నవ్వు"**

బతుకమ్మకు బంగారం రంగుల్ని అద్దేది తంగేడుపువ్వు. తాంబాళంలో తంగేడుపూలు లేనిదే బతుకమ్మ తయారు కాదు. స్త్రీలకు తంగేడుపూలతో సింగారించిన బతుకమ్మ పండుగే పెద్ద పండుగ. భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో ఇట్లా పూలతోని పండుగ చేసుకొనే సందర్భాలు తక్కువ. తంగేడుపూలకు ఔషధ గుణమున్నది. పసుపు వర్ణపు తంగేడు పువ్వు తెలంగాణ రాష్ట్ర సిగలో పుష్పమై అలంకరించబడింది. తెలంగాణ రాష్ట్ర చిహ్నమైంది. తెలంగాణ స్త్రీ పవిత్రంగా ఆడుకునే బతుకమ్మ పండుగను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

తంగేడుపువ్వు, పాలపిట్ట, జమ్మిచెట్టు, జింక ఇవన్నీ కూడా మన సంస్కృతిలో భాగం. తెలంగాణ ప్రజల మనస్సుకు అద్దం పట్టేవి. మన తెలంగాణ రాష్ట్రానికి మనకు సంబంధించిన వాటిని అధికారికంగా రాష్ట్ర చిహ్నాలుగా ప్రభుత్వం ఎంపిక చేయడం అందరికి ఎంతో సంతోషాన్ని కలిగించింది.

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

**(అ)** రాష్ట్ర చిహ్నాలు ఏవి? వాటి గురించి చెప్పండి.

**(ఆ)** తంగేడుపువ్వునే రాష్ట్ర పుష్పంగా ఎందుకు ఎన్నుకున్నారు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

**(అ)** పాఠం చదువండి. రాయండి.

1. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు ______________________

2. తెలంగాణ రాష్ట్ర జంతువు ____________ పక్షి ______________

   వృక్షం ____________ పుష్పం ___________ పండుగ _____________

3. జమ్మి ఆకులను ఈ రకంగా కూడా పిలుస్తారు ____________________

[redacted]

**(ఆ)** కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

మనదేశం భారతదేశం. ప్రపంచంలోని అన్ని దేశాలకు అధికారిక చిహ్నాలు ఉంటాయి. అదే విధంగా మన దేశానికి కూడా చిహ్నాలు ఉన్నాయి. వీటిని జాతీయ చిహ్నాలు అంటారు. మూడు రంగుల జెండా మన జాతీయ జెండా. జాతీయ పక్షి నెమలి, జాతీయ జంతువు పులి, జాతీయ వృక్షం మర్రిచెట్టు, జాతీయ పుష్పం తామర, జాతీయ ఫలం మామిడిపండు.

దేశ సమగ్రతకు, సమైక్యతకు ప్రతీక అయిన మన జాతీయపతాకంలో మూడురంగులు ఉన్నాయి. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ. తెలుపురంగు మధ్యలో అశోక చక్రం ఉన్నది. కాషాయ రంగు త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. తెలుపురంగు శాంతికి, సత్యానికి చిహ్నం. ఆకుపచ్చరంగు నమ్మకానికి, సమృద్ధికి, భూమికి సంకేతం. జెండా మధ్యలో నీలిరంగులో ఉన్న అశోక చక్రంలో 24 ఆకులు ఉన్నాయి. ఈ 24 ఆకులు, 24 గంటలకు, క్రమశిక్షణకు, ధర్మానికి సంకేతం. ఇది సూర్య బింబానికి సూచిక.

1. జాతీయ చిహ్నాలు రాయండి.

   ____________________________________________

2. అశోక చక్రంలో ఎన్ని ఆకులున్నాయి? అవి దేనిని సూచిస్తున్నాయి?

   ____________________________________________

3. జెండాలో కాషాయరంగు విశిష్టత రాయండి.

   ____________________________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) రాష్ట్ర పక్షి ఏది? దాని గురించి రాయండి.

______________________________

______________________________

(ఆ) జమ్మిచెట్టు ఆకులను గురించి నీకు తెలిసింది సొంత మాటల్లో రాయండి.

______________________________

______________________________

(ఇ) 'తంగేడుపువ్వు' గురించి రాయండి.

______________________________

______________________________



## IV. పదజాలం

(అ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

ఉదా: పుష్పం = లత జడలో చామంతి పుష్పం పెట్టుకున్నది.

చిహ్నం = ______________________________

నిర్ణయించు = ______________________________

పసుపు వర్ణం = ______________________________

(ఆ) "సోపతి" అనే పదంలో 'సో' తీసివేస్తే 'పతి' ఉంటుంది కదా! పతి అంటే మొగుడు అని అర్థం కూడా ఉంది. ఇట్ల ఒక అక్షరం తీసివేసినా అర్థం వచ్చే పదాలు ఉంటాయి.

కింది పదాలు చదవండి. వీటిలో ఇలాంటి పదాలు గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| భోజనం | ప్రబంధం | కపటం | సుమతి | టమాట |
| పకోడి | తామర | కవాటం | గమనం | కాపురం |

SCERT TELANGANA



## V. సృజనాత్మకత

రాష్ట్ర చిహ్నాల బొమ్మలు గీయండి. వాటికి రంగులు వేయండి. వాటిని ప్రదర్శించండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది ఖాళీలలో సరైన ద్విత్వాక్షరాలు గుర్తించి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. అ ___ | 2. ని ___ న | 3. మొ ___ | 4. ము ___ |
| 5. క ___ | 6. అ ___ | 7. పి ___ | 8. గు ___ |
| 9. బి ___ | 10. అ ___ | 11. దు ___ | 12. దు ___ |
| 13. ప ___ | 14. కు ___ | 15. అ ___ | 16. నా ___ |

**(ఆ) కింది పదాలు ధారాళంగా, స్పష్టంగా చదవండి. ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| శక్తి | ధర్మం | మూర్ఖుడు | న్యాయం |
| వ్యక్తిత్వం | సూర్యరశ్మి | కృష్ణార్జునులు | ఖడ్గం |

**(ఇ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | డ్గ | ర్మ | ర్జు | న్యా | వ్య |
| త్వం | ర్య | శ్మి | ష్ణా | ర్ణ | క్ర |

పై అక్షరాలను గమనించారు గదా! ఇట్లా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) పాఠం చదువండి. సంయుక్తాక్షర పదాలు వెతకండి. రాయండి.

## ప్రాజెక్టు పని



తెలంగాణ రాష్ట్ర చిహ్నాలైన జింక, జమ్మిచెట్టు, పాలపిట్ట, తంగేడుపువ్వులకు సంబంధించిన కథలు తెలుసుకొని చెప్పండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | రాష్ట్ర చిహ్నాల గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పేరా చదివి జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3. | రాష్ట్ర పక్షి గురించి, జమ్మిచెట్టు గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | రాష్ట్ర చిహ్నాల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |

## సూక్తి


గత చరిత్ర చదువడంతో పాటు భావి తరానికి చరిత్ర సృష్టించాలి.



SCERT TELANGANA

# 12. తోటతల్లి

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.




ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏం కనిపిస్తున్నవి? ఎవరెవరున్నారు?
* వాళ్లు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు?
* వాళ్లతో పాటు మీరు ఉండి ఉంటే ఏం చేస్తారు?

**పిల్లలూ! ఇట్లా చేయండి!**

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



అదుగదుగో తోటతల్లి
మన పాలిట పాలవెల్లి
రమ్మని పిలిచెను గదరా
రామూ, సోమూ పదరా

తమ్ములార మనమంతా
తప్పక వెళ్ళాలిరా
ఆటలతో పాటలతో
పూటలు గడపాలిరా....

ముందు ముందుగా దాగుడు
మూతలె ఆడాలిరా
పిమ్మట పాటలతో, తల
దిమ్మును వీడాలిరా....

ఆటపాటలైనాక
అలసి పోవునందాక
చిన్న చిగురు పాపలతో
వన్నెపూల బాలలతో

మనసు దీర మమతలూర
మాటలాడుదామురా
మంచి మంచి కథలను
మనమంతా విందామురా...

– డా॥ సి. నారాయణరెడ్డి

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) తోట ఎట్లా ఉంటుంది? మీరు తోటకు పోతే ఏమేం చేస్తారు?



### II. ధారాళంగా చదవండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

(అ) గేయాన్ని చదవండి. గేయంలోని ప్రాస పదాలు రాయండి.

ఉదా: తోటతల్లి    పాలవెల్లి

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

(ఆ) కింది పదాల్ని చదవండి. వీటిని సరిగ్గా రాస్తే పాఠంలోని గేయ పాదాలవుతాయి. సరిగా రాయండి.

వీడాలిరా, తల, ముందు, దాగుడు, ముందుగా, ఆడాలిరా, మూతలె, దిమ్మును, పిమ్మట, పాటలతో

______________________

______________________

______________________

______________________



### III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

(అ) మీరు ఆడుకొనే ఆటలు ఏవి? వాటిని మీరు ఎక్కడ ఆడుతారు?

______________________

______________________

______________________

______________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఆ) మీరు మీ మిత్రులతో ఏమేం మాట్లాడుతారు?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

(ఇ) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

________________________________________

________________________________________

________________________________________

________________________________________



## IV. పదజాలం

(అ) గేయంలోని "ముందు ముందు" అనే పదం ఉన్నది కదా! ఇట్లాంటి పదాలను పాఠంలో వెతకండి. అట్లాంటివి మీకు తెలిసిన పదాలు కూడా రాయండి.

ముందు ముందు

(ఆ) కింది పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

1. క్రికెట్ మైదానం ఆట

ఉదా:- క్రికెట్ ఆటను మైదానంలో ఆడుతారు.

2. టీచర్ తరగతి పాఠం

________________________________________

3. పొలం నాగలి పంట

________________________________________



SCERT TELANGANA

(ఇ) **ఆధారాలతో పదాలు కనుక్కోండి.**

1. వర్షం వా ☐
2. ఏడు రోజులు వా ☐
3. నది కంటే చిన్నది వా ☐
4. వీడు కాదు వా ☐
5. వీధి వా ☐

## V. సృజనాత్మకత

**బొమ్మ చూడండి. బొమ్మ ఆధారంగా కథ రాయండి.**



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) **కింది పదాలను ధారాళంగా, స్పష్టంగా చదవండి.**

శాస్త్రం  రాష్ట్రం  జ్యోత్స్న  ఈర్ష్య  సామర్థ్యం  సత్త్వం

(ఆ) **కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.**

స్త్రం  ష్ట్రం  త్స్న  ర్ష్య  ర్థ్య  త్త్వం

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి. ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని “సంశ్లేష” అక్షరాలు అంటారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

(ఇ) 11 వ పాఠంలో కొన్ని సంశ్లేష అక్షర పదాలు ఉన్నాయి. వెతికి రాయండి. చదువండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

## ప్రాజెక్టు పని



మనకు కనిపించే చెట్లు, పూల పేర్ల జాబితాను తయారు చేయండి. తరగతి గదిలో వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2. | గేయం ఆధారంగా గేయ పంక్తులను, ప్రాస పదాలను గుర్తించి రాయగలను. | ఔను / కాదు |
| 3. | గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | చిత్రం ఆధారంగా కథ రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

విద్యార్థులకు విద్య, వినయం, వివేకంతో పాటు ఆటపాటలు, శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కూడా అందించినపుడే సంపూర్ణ మూర్తిమంతులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారవుతారు.





## చదువు ఆనందించు

# పక్షులు





పక్షుల చూడవె చెల్లెలా!
జ్ఞానం నేర్వర తమ్ముడా!! ॥ పక్షుల ॥

కావుకావు మని యరిచే కాకులు
ఏకతనేర్పె వెలుగు రేకలు
చిలుకలు పలికే కమ్మని మాటలు
తీపిని పంచే తేనెల ఊటలు ॥ పక్షుల ॥

గడ్డిపోచలను ఏరుక వచ్చెను
గిజిగాడల్లే గూడే నచ్చెను
ఒంటికాలిపై చేపల వేట
కొంగలె నిజముగ సహనపు కోట ॥ పక్షుల ॥

కూకూ యంటూ పలికింది
కోయిల నిన్నే పిలిచింది
స్వచ్ఛపు తెల్లని పావురము
శాంతికి తానే చిహ్నమ్ము ॥ పక్షుల ॥

రంగుల శోభతొ మెరిసింది
దివ్య పాలపిట్టగ విరిసింది
అందపు పింఛం పురి విప్పంగ
సుందర నెమలి నాట్య మాడంగ ॥ పక్షుల ॥

కిచకిచ మనియెడి పిచ్చుకలే
మనకందరికీ బహు మచ్చికలే
కొక్కొరొకో యను కోడిపిలుపులే
జగానికంతా మేలు కొలుపులే ॥ పక్షుల ॥




















SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# 13. మహాత్ముడు

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?
* బాలునికి వాళ్ళ అమ్మ ఏమి ఇస్తున్నది? ఎందుకు ఇస్తున్నది?
* మీకు కూడా మీ అమ్మ ఇట్లాంటిది ఇస్తే మీరు ఏం చేస్తారు?


పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.



SCERT TELANGANA

"మీరు దేనికోసమో వెదుకుతున్నారు?" అని అడిగింది ఆమె.



"ఔను! నేను రాసుకునే పెన్సిల్ కనబడటం లేదు". అన్నాడు ఆయన మెల్లగా. అయితే "కొత్త పెన్సిల్ తీసుకొండి" అంటూ ఆమె పెన్సిల్ చేతికి ఇవ్వబోయింది.

"నేను కొత్త పెన్సిల్ కావాలని అడగలేదే!" అంటూ వెదకటంలో మునిగిపోయాడు ఆయన. చాలా సేపటికి కాగితాల మధ్య ఆ పెన్సిల్ దొరికింది. అది వేలెడంత కూడా లేదు. దాన్ని చూశాక ఆయన ముఖంలో చాలా సంతృప్తి కనిపించింది.

"ఇంత చిన్న పెన్సిల్‌కు అంత విలువ ఇవ్వాలా?" అని అడిగింది ఆమె.

"పనికొచ్చే ప్రతి వస్తువుకూ విలువ ఇవ్వాలి. పడేయకూడదు. దేనినైనా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి" అంటూ తన పుస్తకంలో రాసుకోసాగాడు.

పిల్లల్లారా! ఈ మాటలు అన్నది ఎవరో తెలుసా? ఎవరో కాదు, మన బోసినవ్వుల తాత 'గాంధీజీ'. మన దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం అహింసా మార్గంలో పోరాడిన మహనీయుడు. ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబరు 2వ తేదీన గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించాడు. ఆయన తండ్రి కరమ్‌చంద్ గాంధీ. తల్లి పుత్లీబాయి.

తల్లి పుత్లీబాయి ప్రతిరోజూ గాంధీకి ఎంతో ప్రేమతో కథలు చెప్పేది. ఆయన ఎంతో ఆసక్తితో వినేవాడు. గాంధీజీ ఆసక్తిని ఆయన తండ్రి గ్రహించాడు. ఆయన ఒక రోజున "శ్రవణ కుమారుని నాటకం" అనే పుస్తకాన్ని గాంధీజీకి కొనిచ్చాడు. గుడ్డివాళ్ళయిన తల్లిదండ్రులకు సేవచేసిన శ్రవణుని కథ గాంధీని బాగా ఆలోచింపజేసింది. తాను కూడ శ్రవణుని లాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నాడు. అప్పటినుంచి తల్లిదండ్రుల మాటను జవదాటేవాడు కాదు.

అట్లాగే ఒకసారి గాంధీజీ "సత్యహరిశ్చంద్ర" నాటకం చూశాడు. హరిశ్చంద్రుడు సత్యం కోసం పడిన కష్టాలను నాటకంద్వారా గాంధీజీ తెలుసుకున్నాడు. నాటి నుండి తానుకూడా సత్యాన్నే పలుకాలని నిర్ణయించుకున్నాడు. చిన్నప్పటి ఈ సంఘటనలు గాంధీజీ జీవితంలో చెరగని ముద్ర వేశాయి. జీవితంలో క్రమశిక్షణ, సత్యం, అహింస మొదలైన మార్గాలను ఆయన అనుసరించాడు.

ఒకరోజున గాంధీకి వచ్చిన ఉత్తరాలకు ఆయన కార్యదర్శి సమాధానాలు రాస్తున్నాడు. ఒక తెల్లకాగితం తీసి, చింపి రాయబోతున్నాడు. ఇదంతా గాంధీజీ గమనించాడు. కార్యదర్శిని మందలిస్తూ "కార్డుతో సరిపోయేదానికి కాగితం ఎందుకు? కవరు, అదనపు పోస్టేజీని ఎందుకు వృథాచేయడం?" అన్నాడు.

కార్యదర్శి పొదుపు విషయంలో గాంధీజీ దగ్గర మంచి గుణపాఠం నేర్చుకున్నాడు. ఏదైనా సరే అనవసరంగా వృథా చేయుటకు గాంధీజీ ఇష్టపడేవాడు కాదు. తనకు వచ్చే ఉత్తరాలలో వెనక వైపు ఖాళీగా ఉంటే అక్కడ కూడా రాసుకొనేవాడు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఇట్లాగే సబర్మతి ఆశ్రమంలో అన్నం తినేచోట బోర్డు మీద "ఆశ్రమం ఆస్తి అందరిది. ఇది ఈ దేశంలో చాలా బీదవాళ్ళ ఆస్తిగా భావించాలని నేను ఆశిస్తున్నా" అని రాయించాడు.

"అవసరానికి మించి ఉప్పయినా సరే వడ్డించుకోవద్దు, నీరు కూడా వృథా చేయగూడదు" అని కూడా రాయించాడు. గాంధీజీ జీవితంలో తాను నమ్మిన విషయాలను ఆచరించేవాడు. ఏదైనా తాను ఆచరించిన తరువాతే ఇతరులకు చెప్పేవాడు.

గాంధీజీ తన పనులను తానే చేసుకొనేవాడు. ఆశ్రమంలో ఉంటూ పరిసరాలను తానే శుభ్రం చేసేవాడు. తన బట్టలకు కావలసిన నూలును తానే వడికేవాడు. తన బట్టలను తానే ఉతుక్కునేవాడు. బ్రిటిష్ వారు మన దేశాన్ని పాలించడం చూసి స్వాతంత్ర్యం కోసం కృషి చేశాడు. పోరాటంలో నాయకులను, ప్రజలందరినీ ఒకే తాటిమీద నడిపించాడు. గాంధీజీకి ఆయన భార్య కస్తూరిబాయి చేదోడువాదోడుగా ఉండేది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయనకు సహకరించింది. గాంధీజీ అంటరానితనం మహాపాపం అన్నాడు. మానవులందరూ ఒకటేనన్నాడు. అందరికీ మేలు జరగాలని కోరుకున్నాడు. సత్యం, అహింస, ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదల అన్నవి గాంధీని గొప్ప నాయకుడిని చేశాయి. అందువల్లనే ఆయన మహాత్ముడు అని పేరుపొందాడు.





## ఇవి చేయండి

### I. వినండి - ఆలోచించి చెప్పండి

**(అ)** **గాంధీ సత్యహరిశ్చంద్ర నాటకం చూశాడు కదా! మీరెప్పుడైనా నాటకాలు చూశారా? మీరు చూసిన నాటకాల గురించి చెప్పండి.**

**(ఆ)** **పొదుపు విషయంలో గాంధీజీ కథ ద్వారా మీరు ఏం తెలుసుకున్నారు?**



## II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి

**(అ) "తాను కూడా శ్రవణునిలాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నాడు" ఈ వాక్యమున్న పేరా మీ పాఠంలో ఎక్కడున్నదో చదువండి. దానికింద గీతలు గీయండి.**

**(ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పులను (✓) గుర్తించండి.**

1. గాంధీజీ తల్లి పుత్లీబాయి. ( )
2. గాంధీజీ బందరులో పుట్టాడు. ( )
3. గాంధీజీ తన పనులను తానే చేసుకునేవాడు. ( )
4. 1969 అక్టోబరు 2వ తేదీన గాంధీజీ జన్మించాడు. ( )
5. సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ ఉండేవాడు. ( )

**(ఇ) కింది జాబితాను చదువండి. మీరు సొంతంగా చేసుకునే పనులకు (✓) ఉంచండి. ఇతరుల సహాయంతో చేసుకునే పనులకు (✗) ఉంచండి.**

| | |
|---|---|
| పళ్లు తోముకోవడం | |
| స్నానం చేయడం | |
| అన్నం తినడం | |
| పాఠశాలకు తయారు కావడం | |
| ఇంటి దగ్గర చదువడం, రాయడం, లెక్కలు చేయడం | |
| సంచిలో పుస్తకాలు సదురుకోవడం | |
| పుస్తకాల సంచి చినిగిపోతే కుట్టుకోవడం | |
| ఆట వస్తువులను సరిగా ఉంచుకోవడం | |
| తల దువ్వుకోవడం | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

**(అ) గాంధీజీ పాఠం వల్ల నువ్వు తెలుసుకొన్న విషయాలు ఏమిటి?**

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

**(ఆ) కింది వాటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలి. ఎందువల్ల?**

1. నీరు : ____________________

2. ఆహారం : ____________________

3. విద్యుత్తు : ____________________



## IV. పదజాలం

**(అ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి తగిన అర్థాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లలో చూపించండి.**

1. గాంధీజీ <u>అహింస</u> మార్గంలో నడిచి, స్వాతంత్ర్యాన్ని సాధించాడు. ( )

   ఏ. సంతోషం బి. బాధపెట్టడం సి. హింసలేని

2. తాగే నీటిని <u>వృథా</u> చేయగూడదు. ( )


   ఏ. ఆడుకోవడం బి. పాడుకోవడం సి. అనవసరంగా వాడడం

3. మన దేశానికి పేరు తెచ్చిన వివేకానందుడు <u>మహనీయుడు.</u> ( )

   ఏ. గొప్పవాడు బి. చెడ్డవాడు సి. సామాన్యుడు

SCERT TELANGANA

(ఆ) రాయడానికి ఉపయోగించే వస్తువుల పేర్లు రాసి వాటితో ఏమేమి రాస్తారో వాక్యాలు రాయండి.




ఉదా: స్కెచ్ పెన్నులతో చార్ట్ మీద రాస్తాం.

[redacted]



## V. సృజనాత్మకత

గాంధీజీ బొమ్మ గీయండి. రంగులు వేయండి. ఆయన గురించి రాయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

(అ) ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలు అంటే ఏమిటో తెలుసుకున్నారు కదా! పాఠం చదివి ఆ అక్షరాలున్న పదాల కింద గీత గీయండి.

(ఆ) గీత గీసిన పదాల నుండి ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాలున్న పదాలను వేరు చేసి పట్టికలో రాయండి.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## ప్రాజెక్టు పని



మీ వస్తువులు ఎక్కడైనా పోగొట్టుకొని తిరిగి ఎవరైనా తెచ్చి ఇస్తే వారికి కృతజ్ఞతలను ఏ ఏ భాషలలో ఏమని చెబుతారో తెలుసా? తెలుసుకొని రాయండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | గాంధీజీ పొదుపు గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా తప్పు, ఒప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | నీరు, ఆహారం, విద్యుత్తును ఎందుకు పొదుపు చేయాలో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గాంధీజీ బొమ్మ గీసి రంగులువేయగలను. ఆయన గురించి రాయగలను. | ఔను / కాదు |



### సూక్తి

ఉన్నతమైన ఆదర్శం ఉండటం, దాన్ని చేరుకోడానికి ఓపిక, కష్టపడటం, మన జీవిత సూత్రంగా ఉండాలి.

– డా. బి. ఆర్. అంబేడ్కర్

SCERT TELANGANA



# ఆట బతుకు

పుంగిరులు పూయంగ
పూబంతు లాడంగ
గుడిగుంచ మాడంగ
చెడుగుడులు దూకంగ
ఆరి తేరిన పిల్లలూ ఆల్లు
– పెరిగేటి నెల పొడుపులు

వన్నె వన్నెల పురుగు
జింగన్న దొరికింది
అగ్గిపెట్టెలో దాచి
ఆడుకుంటారంట
బంతి ఆకునే తెచ్చిరీ దానికి
– బువ్వ అని తినిపిచ్చిరి

ముక్కు గిల్లే ఆట
చక్కనీ పూ పేర్లు
మెల్లగొచ్చీ గిల్లె
చక్కని పాపెవరు
స్పర్శతో పసిగట్టిరీ పిల్లలు
– ప్రతిభ మాటేమందుము

చిర్రగోనే గోటి
సూటి నేర్పెడి ఆట
చిత్తు బిల్లాడుతూ
నడక నేర్చిన తీరు
ఆటల్లో బ్రతుకున్నదీ పిల్లలకు
– పాటల్లో తెలివున్నది







తాటి కాయలు రెండు
బండి చక్రాలంట
మూడు మూలల బండి
ముందుకొక తాడంట
చిన్న పిల్లలు ఎక్కగా గుంజిరి
– బాటసాగెను చక్కగ

కార్తె గుర్తుకు పేరు
ఆరుద్ర పురుగంట
కుంకుమై మెరువంగ
పట్టువలె మురువంగ
గుండె జేబులో దాచిరీ గుట్టుగ
– తోటి వాళ్ళకు చూపిరి

తుడుమాట గుప్పెట్లో
తెలుపాలి ఏముందొ
ఇటు నుండి వచ్చాడు
ఏమి తెచ్చుంటాడు
ఊహలతొ విహరించిరీ పిల్లలు
– ఉన్నదే చెప్పేసిరి.




SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# 14. చెట్టు కోరిక

బొమ్మను చూడండి - ఆలోచించి మాట్లాడండి.



ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

* బొమ్మలో ఏం కనిపిస్తున్నది?
* ఏనుగును చీమ అట్లా లేపగలుగుతుందా?
* చీమ ఏనుగును ఎత్తినప్పుడు ఏనుగుకు ఎట్లా అనిపించి ఉంటుంది? చీమ ఏమనుకుంటున్నది?

పిల్లలూ! ఇట్లా చేయండి!

* పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
* పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.
* గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడగండి లేదా **'పదాలు - అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకొండి.




SCERT TELANGANA

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన చిన్న మామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్యల నుంచి దూరడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మల మీద కూర్చోవడమంటే పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్ల తొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడుతలు పైకీ, కిందికీ తిరుగుతూ సంబురంగ ఉండేవి. వీటన్నిటితో చెట్టు సోపతి చేసుకున్నది. ఇవన్నీ చెప్పే ముచ్చట్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ఒకరోజున చెట్టు "మీరు ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అని పక్షులను అడిగింది. "గూడు కట్టడం కోసం గడ్డి, పుల్లలు ఏరుకొస్తున్న" అన్నది ఒక పక్షి. ఇంకొక పక్షి, "ఆహారం కోసం నేను తిరగని చోటు లేదు. చివరికి ఒక పాప తినడానికి కొన్ని గింజలు పెట్టింది" అని సంబురంగా చెప్పింది.

ఈ లోపల కోతులు వచ్చాయి. "ఎక్కడనుంచి వస్తున్నారు?" అని కోతులను అడిగింది చెట్టు. కోతులు, "మేము ఈరోజు గుడికి వెళ్లాం. అక్కడ అరటి పండ్లు, కొబ్బరి ముక్కలు దొరికాయి. దారిలో జామపండ్ల తోటకు పోయాం. ఆ తోటలో పండ్లు తెంపుకొని తిన్నాం. అక్కడే టోపీలు అమ్ముతున్న ఆయన దగ్గర టోపీలన్నీ గుంజుకొచ్చినం. ఇదిగో! మా నెత్తుల మీద చూడు", అంటూ టోపీలను చూపించాయి.




SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

చిన్నమామిడి చెట్టు నవ్వింది. "మీరు భలే గమ్మత్తు చేస్తున్నారే!" అన్నది. అంతలో చీమలు బారులు కట్టి తొర్రలోకి రావడం చూసింది. చీమల్ని అడిగింది చెట్టు. "మీరు ఎక్కడికి పోయివస్తున్నారు?" అని. అందుకు చీమలు, "వచ్చేది వానాకాలం కదా! ముందు చూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం" అని చెప్పాయి. "ఊళ్ళో పిల్లలకు ఉసిరికాయలు తెంపి ఇచ్చాం. మేమూ కొన్ని తిని వస్తున్నాం" అని ఉడుతలు కూడా చెప్పాయి.



అందరూ వెళ్లిపోయాక ఒంటరిగా మిగిలిపోయిన చిన్నమామిడి చెట్టు నిట్టూర్చింది. "నేనెప్పుడూ ఎక్కడికీ పోలేను" అని కండ్లల్ల నీళ్ళు తెచ్చుకున్నది. "ఏడువకే, నా చిన్ని చెట్టా" అని పక్క నున్న పెద్దచెట్టు ఊరుకోపెట్టింది. "మనం చెట్లం, ఒకచోట నిలకడగ నిటారుగా నిలిచి ఉంటా. మనం పక్షులకు, ఉడుతలకు, కీటకాలకు, ఇంకా అనేక జీవులకు నివాసం కల్పిస్తాం. మనం ఇట్లా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలు, పండ్లు ఎట్లా భరిస్తాం? మనం భూమిని పట్టుకొని ఉండకపోతే మట్టి కొట్టుకపోదా?" అన్నది పెద్దచెట్టు.

"వీటితో నాకేం సంబంధం?" అని చిన్న చెట్టు నారాజైంది.

"నాకు కూడా పక్షుల్లా, కోతుల్లా, చీమల్లా తిరగాలని ఉన్నది. ఎగరాలని ఉన్నది" అని చిన్న చెట్టు అనుకున్నది. "నిజంగా అట్లా జరిగితే ఎంత మంచిగుండేదో!" అని చిన్న చెట్టు వాపోయింది. అట్లా జరగాలని వనదేవతను కోరుకున్నది. చిన్నచెట్టు అట్లా అనుకుందో లేదో, చెట్టు వేర్లు భూమిలో కదిలాయి. భూమి పైకి వచ్చాయి.

'అరే....! నేను కూడా నడుస్తున్నా" అని చెట్టు సంతోషపడ్డది. "నేనింక ప్రపంచమంతా చూసి వస్తా," అనుకుంటూ చిన్నచెట్టు అడవిలోంచి బయలుదేరింది.

చెట్టు అట్లా నడుచుకుంటూ పోతున్నది. దానికి రోడ్డుపక్కన వంట వండుకొంటున్న వాళ్ళు కనిపించారు. నడిచే చెట్టును చూసి భయపడి పారిపోయారు. చిన్న చెట్టు నవ్వుకున్నది.

అది నిప్పును చూసింది. ఇదెట్లా ఉంటదో? చూద్దామని ఒక కొమ్మను నిప్పుమీదకు వంచింది. నిప్పు తగలగానే కొమ్మ అంటుకున్నది. మంటలు మీదికి లేవడం మొదలైంది.

SCERT TELANGANA


"అమ్మో మంట! అమ్మో బాధ!" అనుకుంటూ ఏడ్చింది. "కాపాడండి! కాపాడండి!" అని మొత్తుకున్నది. పక్షులు ఈ చెట్టు అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి గాలికి చెప్పాయి. మా స్నేహితుణ్ణి కాపాడమని వేడుకున్నాయి. గాలి దబదబా పోయి ఒక మేఘాన్ని ఇటు దిక్కు తెచ్చింది. దాంతో మబ్బు వచ్చింది. వాన కురువడం మొదలుపెట్టింది. మంట ఆరిపోయింది. చెట్టు "హమ్మయ్య!" అని దమ్ము తీసుకున్నది. చెట్టు మళ్ళీ ముందుకు నడిచింది. దాని కొమ్మలు చాలా కాలిపోయాయి. దాని అందం కూడా తగ్గిపోయింది. అట్లా నడుస్తూ నడుస్తూ మిట్టపల్లి అనే ఊరు చేరుకున్నది.

జీవితంలో ఇంతవరకు అది ఊరు ఎట్లా ఉంటుందో చూడలేదు. అందుకని అది ఆశ్చర్యంతో అట్లా చూసుకుంటూ నిలబడ్డది. ఇంతలో కట్టెలు కొట్టుకొనేవాళ్ళు ఇద్దరు నడుస్తున్న చెట్టును చూశారు. దగ్గరకొచ్చి కొమ్మలు విరుచుడు మొదలు పెట్టారు. చెట్టెక్కి కాయలు తెంపుకోసాగారు.

"అయ్యయ్యో! ఎవరైనా వచ్చి నన్ను కాపాడండి" అని చెట్టు మొత్తుకున్నది. ఆ మొత్తుకునుడు గండు చీమలు విన్నాయి. వెంటనే బయటికి వచ్చాయి. కట్టెలు కొట్టేవాళ్ల పెయ్యి మీదికి పాకి బాగా కుట్టాయి. వాళ్ళు భయపడి పారిపోయారు. చిన్న మామిడిచెట్టు తన రూపం చూసుకుని బాధపడుతూ ముందుకుసాగింది. తొవ్వలో దానికి బాగా దూపైంది, ఆకలైంది. కాని దాని ఆకలి తీర్చేవారే లేరు. చెట్టు బాధతో ముందుకు సాగింది. రోడ్డు మధ్యలో నడుస్తున్న చెట్టును చూసి అందరూ తికమక పడ్డారు. చెట్టును తప్పించే ప్రయత్నంలో బస్సులు, కార్లు, బండ్లు ఒకదానికొకటి గుద్దుకున్నాయి.

చెట్టును పోలీసాయన చూశాడు. "చెట్టు రోడ్డుమీద నడువరాదు" అంటూ చిన్నచెట్టును గొరగొర గుంజుకపోయాడు.

"అయ్యో! అయ్యో! సాయం చేయండి. నన్ను కాపాడండి". అని చిన్నచెట్టు గట్టిగా ఏడ్చింది. ఈసారి కోతులు చెట్టును కాపాడ్డానికి ఉరికురికి వచ్చాయి. పోలీసాయన మీదకు దూకబోయాయి. పోలీసాయన కోతులను తరిమికొట్టాడు. అదను చూసి చెట్టు కూడ ఉరికింది. ఉరికి ఉరికి తిరిగి అడవికి చేరింది. తనకు నడక వద్దేవద్దని వనదేవతను వేడుకున్నది.



పక్కనున్న పెద్దచెట్లు "నువ్వు చాలా మారిపోయావు. విశాల ప్రపంచాన్ని చూశావా? కోరిక తీరిందా? ఎట్లున్నది?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాయి.

"ఈ అడవిలో ఉన్నంత సుఖం ఇంకెక్కడా లేదని తెలుసుకున్నా, బుద్ధి వచ్చింది" అని చెట్టు చెప్పింది. కొంత కాలానికి చిన్న మామిడిచెట్టుకు కొత్త చిగుళ్ళు మొలిచాయి. కొత్త కొమ్మలు పెరిగాయి. అన్ని జీవులకూ అది నీడనిస్తూ వాటితో ఆనందంగా జీవించసాగింది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## ఇవి చేయండి



### I. వినండి - ఆలోచించి చెప్పండి

(అ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) మీరే చెట్టు స్థానంలో ఉంటే ఏమి కోరుకొనేవారు? ఎందుకు?



### II. ధారాళంగా చదువండి. అర్థం చేసుకొని చెప్పండి, రాయండి.

(అ) కింది వాక్యాలు చదువండి. ఎవరు ఎవరితో అన్నారో పాఠం చదివి చెప్పండి. రాయండి.

1. నిజంగా అట్లా జరిగితే ఎంత మంచిగుండేదో!
2. ముందుచూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం.
3. గూడు కట్టుకోవడం కోసం గడ్డిపుల్లలు ఏరుకొస్తున్న.
4. మనం ఇట్లా ఒకచోట నిలిచి ఉండకపోతే కాయలు, పండ్లు ఎట్లా భరిస్తాం?
5. దారిలో జామపండ్ల తోటకు పోయాం.

(ఆ) కింది పేరాలో గీతగీసిన పదాలలో అక్షరాలు తారుమారైనాయి. పాఠం చదివి అక్షరాలు సరిచేసి రాయండి.

అమ్మో మంట! అమ్మో ధబా! అనుకుంటూ ఏడ్చింది.. "కాపాడండి! కాపాడండి!" అని మొత్తుకున్నది. లుక్షుప ఆ అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి లిగా కి చెప్పాయి, మా ణ్ణితుహిస్నే కాపాడమని వేడుకున్నాయి. గాలి దబదబ పోయి ఒక న్నిఘామే ఇటు దిక్కు తెచ్చింది. దాంతో నవా కురవడం మొదలుపెట్టింది. టమం ఆరిపోయింది. చెట్టు య్యమ్మహ అని దమ్ము తీసుకున్నది.



SCERT TELANGANA



## III. ఆలోచించి సొంత మాటల్లో రాయండి. (స్వీయరచన)

**(అ) చిన్న మామిడిచెట్టు నడవడం మొదలుపెట్టాక ఏం జరిగింది?**

______________________________

______________________________

______________________________

**(ఆ) మీరు చెట్టులాగా కదలకుండా ఒకేచోట ఉంటే ఎట్లా ఉంటుందో రాయండి.**

______________________________

______________________________


______________________________



## IV. పదజాలం

**(అ) సూచనల ఆధారంగా గళ్లు పూరించండి.**

1. వెన్నెలనిచ్చే మామ
2. కారాన్ని ఇచ్చే కాయ
3. కొక్కొరొక్కో అనేది
4. అందరూ వేడుకగా చేసుకొనేది
5. వారానికి రోజులు



| | | | | |
|---|---|---|---|---|
| | | మా | | |
| | | మి | | |
| | | డి | | |
| | | పం | | |
| | | డు | | |

**(ఆ) వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలు చూడండి.**

రాము బండి ఎక్కాడు. అట్లాంటి బండ్లు వరుసగా పోతున్నాయి.

పై ఏకవచనం పదం 'బండి', బహువచనంలో 'బండ్లు' గా మారింది. చూశారా?

**కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.**

| | | |
|---|---|---|
| బడి .................. | కీలు .................. | రోలు .................. |
| పండు .................. | గుండు .............. | గుడి .................. |
| కన్ను .................... | కాలు .................. | పెన్సిలు .............. |

SCERT TELANGANA

## V. సృజనాత్మకత

బొమ్మను చూసి
కథను ఊహించి
రాయండి.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పట్టికలో ఉన్న ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను గుర్తించి, వేరుచేసి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కర్మ | ఎద్దు | సున్నం | హస్తం | కర్పూరం |
| స్త్రీ | వర్షం | శాస్త్రం | నల్లి | జ్యోత్స్న |
| సామర్థ్యం | రెప్ప | అత్త | ఈర్ష్య | సూర్యుడు |
| అగస్త్యుడు | దర్శనం | రాట్నం | పచ్చిక | సత్త్వం |

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| [redacted] | | |

SCERT TELANGANA

**(ఆ) పాఠం చదివి సంయుక్తాక్షర పదాలున్న వాక్యాలు రాయండి.**

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

## ప్రాజెక్టు పని



పాఠంలోని చెట్టు, పక్షి, కోతి, ఉడుత, పాత్రలకు మాస్కులు తయారు చేయండి.



## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | చెట్టు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠం ఆధారంగా పేరాలోని పదాలను సరి చేయగలను. | ఔను / కాదు |
| 3. | చెట్టు నడువడం మొదలు పెట్టాక ఏం జరిగిందో సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బొమ్మను చూసి కథను ఊహించి రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

ఆశకు అంతు ఉండదు. దురాశ దు:ఖానికి చేటు.

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# కొబ్బరి బోండం

చదువు ఆనందించు

**అంకెలు ఉన్న చోట బొమ్మల పేర్లతో కథ చదువండి.**




అడవిలో ఒక 1 ఉండేది. అది ఒకరోజు 2 కింద నిద్రపోతున్నది. ఉన్నట్టుండి 'దబ్బు' మని చప్పుడు వినబడ్డది. 1 ఉలిక్కిపడి నిద్రలేచింది. చప్పుడు ఎందుకయిందని అటు ఇటు చూసింది. మళ్లా పడుకున్నది. ఇంతట్ల 'దబ్బు'మని మళ్లా చప్పుడయ్యింది. లేచి చుట్టు చూసింది. ఆకాశం విరిగి పడుతున్నదని అనుకున్నది. వెంటనే భయంతో ఉరికింది. అట్లా పోతుంటే దానికొక 3 కనబడ్డది. 3 , 1 ను 'ఏమైంది? ఎందుకు ఉరుకుతున్నావు?' అని అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది. ఉరుకురుకు,' అని అన్నది. 3 , 1 ఉరుకడం మొదలు పెట్టాయి. వీటికి 4 ఎదురైంది. 'ఆగండాగండి! ఎందుకు ఉరుకుతున్నారు?,' అని 4 అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది' నువ్వు కూడ ఉరుకు', అని 3 చెప్పింది. 4, 3, 1 ఉరుకుతున్నాయి. వీటికి ఒక 5 కలిసింది. 'ఏమైంది? ఎందుకు ఉరుకుతున్నారని' 5 అడిగింది. 4 ,'ఆకాశం విరిగి పడుతున్నది, అందుకే ఉరుకుతున్నాం' అని చెప్పింది. 4 , 3 , 1 తో పాటు 5 కూడ ఉరికింది. కొంత దూరం ఉరికినాక వాటికి 6 ఎదురైంది. 6 వాటిని 'ఎందుకు ఉరుకుతున్నారు? ఏమైంది?' అని అడిగింది. 'ఆకాశం విరిగి పడుతున్నది అందుకే ఉరుకుతున్నాం' అని 5 ఆయాసపడుకుంటూ చెప్పింది. 6 ఆశ్చర్య పోయింది. 'ఆకాశం విరిగి పడ్డప్పుడు నువ్వు చూశావా?' అని 6 అడిగింది. 'నేను చూడలేదు నాకు 4 చెప్పింది' అని 5 అన్నది. 'నువ్వు చూశావా?' అని 4 ని అడిగింది. 4 'నాకు 3 చెప్పింది,' అని అన్నది. 3 ను అడిగితే, నాకు 1 చెప్పింది, అని అన్నది.

'ఆకాశం విరిగి పడ్డదని నీకు ఎట్లా తెలుసు? నువ్వు చూశావా?' అని 6 , 1 ను అడిగింది. అప్పుడు 1 ఇట్ల చెప్పింది. 'నేను 2 కింద నిద్రపోతుంటే దబ్బుమని చప్పుడైంది. దాంతో "ఆకాశం విరిగి పడ్డది కావచ్చు అనుకున్నాను" అని చెప్పింది. 'ఆ 2 కిందికి పోయి చూద్దాం!' అని 6 అన్నది. అన్నీ కలిసి 2 దగ్గరకు పోయి చూశాయి. అక్కడ పెద్ద 7 కనబడ్డది. మళ్ల దబ్బుమని 7 కింద పడ్డది. వెంటనే 1 'అగో! మళ్ల చప్పుడయ్యింది ఆకాశం విరిగి పడుతున్నది, ఉరకండి' అన్నది. అప్పుడు 6 , 7 ను చూపిస్తూ, 'ఇదేనా విరిగిపడ్డ నీ ఆకాశం?' అని 1 తో అన్నది. 1 సిగ్గు పడ్డది. మిగిలిన జంతువులన్నీ తమ తెలివి తక్కువతనానికి ముసిముసిగా నవ్వుకున్నాయి.

SCERT TELANGANA

# పదాలు - అర్థాలు

## అ

అతిశయము – గొప్పదనం, అభివృద్ధి
అధికులు – గొప్పవారు
అధిరోహించుట – ఎక్కుట
అనువు – అనుకూలము
అబ్బు – లభించు, కలుగు
అభినందనలు – మెచ్చుకోలు, పొగుడు
అమృతము – దేవతల ఆహారం
అల్పుడు – నీచుడు
అవని – భూమి
అహింస – హింస చేయకుండుట/ సాధుగుణం

## ఆ

ఆడంబరం – గొప్పదనం
ఆత్మవిశ్వాసం – ధైర్యం, తనమీద తనకు నమ్మకం
ఆబాలగోపాలం – చిన్నపిల్లల నుండి పెద్దల వరకు
ఆలింగనం – కావలించుకొను, కౌగిలింత
ఆశీర్వాదం – దీవెన
ఆసక్తి – శ్రద్ధ
ఆసరా – తోడు
ఆస్థానం – కొలువు, నిలయం

## ఇ

ఇరుమారు – రెండుసార్లు

## ఈ

ఈనుట – ప్రసవించుట, కనుట

## ఉ

ఉత్సవం – పండుగ
ఉనికి – ఉండుట, స్థితి
ఉర్వి – భూమి

## ఊ

ఊసులు – మాటలు

## ఎ

ఎగాదిగా – పైకి కిందికి చూసుడు
ఎన్నుట – లెక్కించుట, వెతుకుట

## క

కంచు – గంట ( శబ్దం) కొరకు ఉపయోగించు లోహం
కట్టుబాటు – నియమం
కఠినము – కష్టము
కనకము – బంగారం
కప్పురము – కర్పూరము
కల్యాణం – పెండ్లి
కాచి – వేడిచేసి
కాపురం – కుటుంబం
కృషి – శ్రమ
కొదువ – తక్కువ
కోన – అడవి
కోలాహలం – సందడి

## గ

గారాలు – అతిగా ప్రేమ చూపటం
గిట్టుట – నశించుట
గుమ్మి – ధాన్యం నిలువ చేసేది

SCERT TELANGANA

## ఘ

| | | |
|---|---|---|
| ఘనంగా | – | గొప్పగా |

## చ

| | | |
|---|---|---|
| చనువు | = | ప్రేమ, దగ్గరితనం |
| చెలిమె | = | నీటి గుంట |

## జ

| | | |
|---|---|---|
| జగం | = | లోకం, ప్రపంచం |
| జన్మదినం | – | పుట్టినరోజు |
| జన్మించుట | = | పుట్టుట |
| జాడ | – | గుర్తు, తోవ |
| జాము | = | ప్రతిమూడు గంటల సమయం ఒకజాము |
| జాలి | = | దయ |

## త

| | | |
|---|---|---|
| తండా | – | గుంపు, వాడ |
| తడబడు | = | తికమక |
| తావు | = | చోటు, స్థానం |
| తీర్థయాత్ర | = | పుణ్య క్షేత్రాలకు వెళ్ళుట |
| తొవ్వ | = | దారి, బాట |
| తోచు | = | ఆలోచన వచ్చు |

## ద

| | | |
|---|---|---|
| దరిచేరు | = | దగ్గరకు వచ్చు |
| దీనులు | = | పేదవారు |
| ద్వీపం | = | చుట్టూ నీరు ఉండి మధ్యలో భూమి ఉండే ప్రదేశం |
| దీక్ష | – | కట్టుబాటు, నియమం |
| దురాలోచన | = | చెడ్డ ఆలోచన |
| దూరడం | = | లోపలికి పోవటం |
| ద్వేషం | = | పగ |

## ధ

| | | |
|---|---|---|
| ధనము | = | సంపద, డబ్బు |
| ధర | – | భూమి, ధరణి |

## న

| | | |
|---|---|---|
| నారాజు | = | బాధ, అసంతృప్తి |
| నిటారుగ | = | నిలువుగ, సక్కగ |
| నిమజ్జనం | = | అనపటం, నీళ్ళల్లో వేయడం |
| నిలకడ | = | స్థిరం |
| నిల్వ | = | దాచుట |
| నివాసం | = | నివసించుస్థలం, ఇల్లు |
| నృత్యం | – | నాట్యం |
| నేస్తాలు | = | సోపతోళ్ళు, మిత్రులు |
| నైవేద్యం | = | నివేదించడానికి తెచ్చిన వస్తువు / పదార్థం |

## ప

| | | |
|---|---|---|
| పరగణాలు | = | భూమిలో కొంత భాగం |
| పరిచయం | = | ఎరుక |
| పరులు | = | ఇతరులు |
| పసందు | = | ఇష్టం |
| ప్రతిభ | = | నేర్పు |
| ప్రతీక | – | గుర్తు |
| ప్రత్యక్షంగా | = | ఎదురుగా |
| ప్రావీణ్యత | = | నేర్పు, నిపుణత |
| పీడించుట | – | బాధించుట |
| పుత్తడి | = | బంగారం |
| పురస్కరించుట | = | సన్మానించుట |
| పుష్పం | = | పువ్వు |
| పెరడు | = | ఇంటివెనుక స్థలం |
| పొదరిల్లు | = | తీగలన్ని పారి అల్లుకున్న ఇల్లు |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

పోకడలు – విధానాలు

**బ**

బింకము – గర్వము, బడాయి
బేల – అమాయకత్వం

**భ**

భాగ్యాలు – సంపదలు

**మ**

మక్కువ – ఇష్టం
మత్తడి – అలుగు, చెరువు నిండినప్పుడు నీరు పొంగి బయటకు వచ్చే స్థలం
మది – మనసు
మహాత్ముడు – గొప్పవాడు
మార్గము – బాట, తొవ్వ
ముచ్చు – దొంగ
ముమ్మారు – మూడుసార్లు
మురిపెం – సంతోషం, ఆనందం
మేలిమి – స్వచ్ఛమైన
మొగులు – మబ్బు, మేఘం
మొత్తుకొను – అరచు, అరవటం

**ర**

రమణీయత – అందం

**ల**

లింగోద్భవం – లింగం పుట్టుక

**వ**

వధ – చంపు
వన్నె – రంగు, అందం
వర్ధిల్లు – అభివృద్ధి చెందు
వలస – బతుకు దెరువు కోసం ఉన్న ఊరు వదిలిపోవడం
విజ్ఞానులు – తెలివి గలవారు
విరించి – బ్రహ్మ, విధాత
వృథా – వ్యర్థం
వెతలు – బాధలు
వేము – వేప

**ష**

షడ్రుచులు – ఆరు రుచులు (తీపి, కారం, పులుపు, ఉప్పు, చేదు, వగరు)

**స**

సందర్శకుడు – చూచుటకు వచ్చిన వాడు
సంప్రదాయము – తరతరాలుగా వస్తున్న ఆచారం
సంబురం – సంతోషం
సంహరించుట – చంపుట
సజ్జనుడు – మంచివాడు
సద్గుణం – మంచిగుణం
సన్మానం – గౌరవం
సమకూరు – లభించు
సమయస్ఫూర్తి – అప్పటికప్పుడు అవసరానికి అనుగుణంగా నడుచుకోవటం
సమీపం – దగ్గర
సాధన – అభ్యాసం
సేలు – చేలు
సొగసు – అందం



SCERT TELANGANA